కాటికెళ్లని శవం

వి.వి.బి.రామారావు



"దొంగ నా కొడుకులు అమ్మ్యామ్యా లుచ్చేసుకుని ఫోన్ చేసేసి నారేటో- ఇంతమందొక్క సారి మూగేసినారేటి !"

"మూక మనలాంటి మడుసులే గురూ...ఆపు" క్లీనరు పోలిగాడు ధైర్యం చెప్పాడు.

డయివోరప్పారావ్ ఆపక తప్పలేదు లారీ. కిటికీలోనుంచి బు పైకిపెట్టి అడిగాడు ఓ ఆసామీని : "ఏఁటీగోల ?"

"దార్లదు గురో...పెద్ద నారీ. ముఁదు కెల్లేవంటే సిక్కులో పోతావ్... శానా బళ్లాగి పోనాయి.

"యాక్సిడెంటయ్యిందా? పోలీసోళ్లు గాని ఉన్నారేటి?"

"ఏటోతెల్దు... దోవలసెవం. రోడ్డుమద్దిగిలా పడున్నాది."

"నా బండి పక్కకి తీసెట్రా!" డయివోరు దిగి ముందుకు డిచాడు.

-"అరెరె! ఆడమడిసి! ఒంటిమీద గుడ్డ పీలికైన్నేదు...గోరం ...గోరాతి గోరం!"

డయివోరు అప్పారావ్ తన గోష మరిచేపోయాడు. ఎవరి గొడవలో వాళ్లున్నారు.

'సందడి సందడి సందడియా!' గంటస్తంభం దగ్గర అరటి పళ్లమ్ముకొనే మనిషి, వాళ్లభాషలో సందడి చేసేస్తోంది. అప్పటికే అరటిపళ్లూ, సపోటాపళ్లూ- జంగిళ్లు అక్కడా అక్కడా కనపడుతున్నాయి.

-"గురూ బొట్టి మొగ వేటలగుంది...బొట్టుమాశావా ఎలా సెదిరి పోనాదో!... కుంకఁపద్ది నట్టుంది మొహం... ఎవురీవిడ?"

"ఎవురంటా?"

"కాలేజీ పిల్ల కాదుకద!"

"ఒంటి మీద గుడ్డపీలిక నేకపోతే ఎవుదో ఎనాగ సెపుతాం!"

-ఒరదల్లో సిక్కుకున్న ముళ్లతుప్ప కంటిసిన్టూ గడ్డీ గాదరా..

"ఒయసు ఇరవై రెండుండచ్చు..."

"ఒళ్లు చూస్తే... ఇద్దరి పిల్లలకి పాలిచ్చిన మనిషిలా ఉంది..."

- "పోలీసులకి ఫోను చెయ్యండి..."

కాలేజీ కుర్ర లెక్చరర్ కాబోలు - ఆ గొంతు వినపడడవేమిటీ ముకుందం ముందుకొచ్చాడు. భాషాతత్వవేత్త. పూర్వాశ్రమంలో సంస్కృత విద్వాంసుడు.

"చూడు భద్రం!"

"అయ్యా! మీరా? మనం చెయ్యాల్సిన పని వెంటనే చేద్దాం. పోలీసువాళ్లకి..."

"ఇది నీ క్లాసురూం కాదు కాని..."

"అదెలా ఉంటుందా మహానుభావా!? క్లాసుల్లో పిల్లలు కనపడి రెండు నెల్లయింది..."

"ఆపు! ఆపేయ్!... నీ మాటల్లో నాదం కంటె వాడే ఎక్కువ వినబడుతోంది - అటుచూడు!"

- "కాశీపట్నం చూడర బాబూ!" అంటూ ఓ పరికరం మీద టమాకు వేస్తున్నాడో ఆసామీ. కోట గుమ్మం దగ్గర ఆడపిల్లల కోసం కాసుకునే కుర్రోళ్లు హైవేమీద కొచ్చేశారు. - బడిపిల్లలూ బడి మానేసి శవాన్ని చూడడానికి వచ్చేశారు.

"ఫోన్..." ఇంకా ఏదో చెప్పబోయాడు భద్రం.

"బొత్తిగా మేష్టరులా మాటాడావ్! నువ్ చెబితే ముందు నీ పేరూ, ఎడ్రసూ కనుక్కొని, ఆ చనిపోయిన మనిషి ఎవరో, ఎపుడు ఎవరిచేత ఎలా చంపబడిందీ చెప్పేవరకూ నిన్ను లాకప్‌లో పడేస్తారు... అందునా అమ్మాయి శవం..." అంటూ ముకుందం భద్రాన్ని పక్కకు తీసుకొచ్చేశాడు.

ముక్కుపొడుం మూటుగా పీల్చి "ఇందులో ఓ నాదం ఉంది ఇది పీల్చేటప్పుడు మనిషి చేసే శబ్దం నాదమని నా ఉద్దేశ్యం ... అతని ఆలోచనలను ఆ నాదం తెలియ చేస్తుంది..."

"ఉండండి బాబూ! అవతల కొంపలంటుకు పోతుంటే..." భద్రం ముకుందం చెయ్యి విదిలించుకోడానికి ప్రయత్నం చేశాడు.

"ఎవడి కొంప? చచ్చినది చచ్చే చచ్చింది...శవం శవమే!.... అందులో అందాన్ని చూసే రసికులూ ఉన్నారంటావ్!...కుర్రాడివి చట్టం, ఆకలి, నిషా, కైపూ వీటన్నింటికి అతీతం ఆ శాల్తీ... శరీర నిర్మాణాన్ని బట్టీ- చర్మం మీద మెరుగును బట్టీ- కండరాల బిగువును బట్టీ శవం వయసూ, శవం గత జీవితంలో చేసే వృత్తినీ, చెందిన తరగతినీ గుర్తించడానికి ఎవరి పాట్లు వాళ్లు పడుతున్నారు. పోలీసులు వచ్చేస్తారు. ఇక చూడడానికేం ఉండదు పద!"

- పోలీసు వ్యాన్ వచ్చింది.

అంతా దోవ ఇచ్చేశారు.

జీపు ... టోపీలు - ఊలలు - మొనగులు - మూలుగులు - గుంపు చెల్లాచెదరయ్యారు .... అయినా ఎవరూ వెళ్లిపోలేదు. దూరంగా నుంచొని చూస్తున్నారు.

- "బోడిగాడి నూనెమిల్లులో మడిసి కదూ?"

"మేష్టరమ్మ చెల్లెల్లా ఉంది!"

"రంగమ్మ కంపెనీలో మొన్న రేత్తిరి ...."

"టేసన్ నుంచి ఎవుడితోనో నా బండి ఎక్కింది ... ఇదే టిక్కడా ...?"

కొన్ని ఎర్రటోపీ గొంతులు ... కొన్ని మందలోని గొంతులు. తాశీల్దారు జీపు వచ్చింది.

పోలీసులు ఎటెన్షన్ లోకి వచ్చేశారు.

"ముందు దీన్ని పక్కకి తీసి ట్రాఫిక్ క్లియర్ చెయ్యండి !"

యస్సై మూడంకెల నంబర్లు నాలుగింటిని పిలిచాడు.

ఖంయ్ ! ఖంయ్ ! చిగుళ్లు చిగిరాయి.

తాసీల్దారు జీపు వెళ్లిపోయింది. శవం కదల్లేదు.

అసలు కథ మొదలయింది.

"దీని సంగతి తెలుసుకోవాలని ఉందా ? దీని చరిత్ర చూడాలని ఉందా?" ముకుందం ప్రశ్నించాడు.

"ఎలా ?" భద్రం ఆర్తంగా అడిగాడు.

"కాశీపట్నం చూడర బాబూ ! చూస్తావా ?"

తెల్ల మొహం వేశాడు భద్రం.

"కోటదగ్గర అమ్మాయిల ముందు – అబ్బాయిల ముందు – నా క్లాసు ఎటెండెన్స్ రిజిష్టర్లలో ఉన్న పేర్లకు సంబంధించిన శాల్త్రీల ముందు కాశీపట్నం చూడడం నామోక్షీ అయితే నా కొంపకిరా .... నా దగ్గరా ఉంది ఆ పరికరం !"

"మరి కాలేజీ ?"

"కాటికెళ్లని శవం రోడ్డుమీద కదలనని మొరాయిస్తూ ఉంటే కాలేజీయా వల్లకాడా ! ముందు పద !"

"ఎబ్సర్డ్ ... అసందర్భం ... "

"చరిత్ర చూస్తే అంత అసందర్భంగా కనపడదు. అసందర్భంలో నుంచి సందర్భం ఆవిర్భవిస్తుంది. ఫ్రమ్ కేయాస్ టు ఆర్డర్. ఫ్రమ్ ది ఎబ్సర్డ్ టు ది రియల్."

భద్రం ముకుందం పట్టువిడిపించుకోలేకపోయాడు.

"ఈ శవం కాటికి వెళ్ళదా ?"

"తెలివితక్కువ ప్రశ్న. కాటికెళ్లలేదు. వెళ్లదు. అందుకే నీకు సాక్షాత్కరించింది. కాలానికి వెనక్కి వెళ్లే గుణం లేదని శాస్త్రం చెపుతోంది.

కాని మనోనేత్రం ముందు కాలానికి పురోగతీ, తిరోగతీ, రెండూ ఉన్నాయి. నువ్ చూశాననుకున్న శవం ఓ వ్యంజనం....ఓ గుఱుతు ఓ-కూర ఓ మీసం – ఓ హల్లు – నువ్ చూసిన శవం ఇవాల్టిదికాదు. కనిష్కుడి కాలంలో ఆల్జెగ్జాండరుకాలంలో, గుప్తులకాలంలో–గోల్కొండ నవాబుల రాజ్యంలో – ఎక్కడిదయినా కావచ్చు ఈ శవం. నిజానికి ఈ శవం అన్నికాలాల్లోనూ ఉంది – హరప్పాలో కూడా ఉండే ఉంటుంది. మనం తవ్వలేకపోయాం అంతే ! ....మార్గాయాసం లేకుండా నేనింతకు ముందు చేసిన ప్రవచనాన్ని అధ్యయనం చేసుకో....లోకంలో శబ్దమూ, నాదమూ రెండూ ఉన్నాయి. దీన్ని గురించి ఇదివరలో చెప్పాను. శబ్దం అంటే కేవలం శబ్దం – అర్థరహితం....కొంతవరకూ భావప్రసరణ చేసినా అది భాషకాదు. భావ ప్రసారం కోసం – మీ ఆంగ్లభాషలో ఆర్టిక్యులేట్ చేసిన ధ్వని నాదం. ఇది నిన్ననే చెప్పా. నాదంలో స్వరాలూ, వ్యంజనాలూ ఉన్నాయి. మగాళ్లు స్వరాలనీ, ఆడవాళ్లు వ్యంజనాలనీ అంటే స్త్రీ విముక్తి సాధకులకు కోపం వస్తుంది. అదీకాక అది నిజంకాదు. స్వరవ్యంజనాల తేడా ఆడామగా ఇద్దరిలోనూ ఉంది. వాళ్లలోనూ, వీళ్లలోనూ, స్వరాలూ ఉన్నాయి, వ్యంజనాలూ, ఉన్నాయి. స్వరానికి సుదూర వ్యాపకశక్తి ఉంటుంది. శ్రావ్యంగా ఉంటుంది. ఇక వ్యంజనం... ఇది లేనిమాట దుర్లభం.వాక్కూ, అర్థమూ విడదీయరాని పార్వతీపరమేశ్వరులయితే స్వరమూ,వ్యంజనమూ వెలుగూ నీడలా విడదీయరానివి–"

"మీ ఉపోద్ఘాతం దేనికి ? ఈ శవం వ్యంజనమా? స్వరమా?"

"కథ చూడాలని నీ సొద ! నీతో మాటాడి లాభం లేదు. కామాతురుడికి కట్టుబట్ట బరువు...పద..." అప్పటికే ముకుంధం ఇంటి ముందు కొచ్చేశారు.

"పద నా గదిలోకి రా !"

గదిలోకి వెళ్లాక చుట్టూచూసి, "ఏదీ పరికరం?" అనడిగాడు భద్రం. "పరికరమా !? ఆఁ! పరికరం కదూ ! అదిగో !" కిటికీ చూపించాడు.

"ఇదా పరికరం ?"

"చూడబ్బాయ్ ! దేనికయినా శిక్షణ కావాలి, బొత్తిగా కాలేజీ అధ్యాపకులకీ, శోభనం గదిలో దంపతులకీ తప్ప. ఫెట్ మని లెంప కాయ కొట్టినట్టు ఇలా డిగ్రీ పుచ్చుకొని అలా ఉపన్యాస మందిరంలోకి దూసుకుపోయావ్ !" అంటూ ముందుకొచ్చాడు ముకుందం.

"కిటికీలోంచి ఏం కనబడుతోంది?"

"చెత్తకుండీ !" భద్రం ఠక్కున చెప్పాడు.

ముకుందం అతని తల నిమిరాడు. మరేం మాటాడలేదు భద్రం.

నూనెమిల్లు ఆవరణలో తూకం ప్రకారం నింపిన డబ్బాలను ఒకటీ ఒకటీ తెచ్చి బయట పేరుస్తోంది ఓ ఆడబడుచు.

కవులు పల్లించిన బాహుమూల రుచులు పాలిండ్లపై ప్రసరించడం చూస్తున్నాడు భద్రం.

కాల్చిన ఇనప్పకడ్డీతో ఒకతను డబ్బాలకు మూతలు తగరంతో ౘతుకుతున్నాడు.

ఒక చెయ్యి బ్యాలెన్స్ కోసం, మీదకెత్తి రెండోచేత్తో డబ్బా మోసుకొస్తోంది. ఎర్రటి వెలుగులో ఆడపిల్ల.

ఓ యువకుడు కిటికీలోనుంచి భద్రం చూసిన దృశ్యాన్నే చూస్తున్నాడు, ప్రబంధ కవుల సహాయంతో కాక సినిమానవలా ప్రభావంతో.

"ఏయ్ పిల్లా ! ఇలా రా !"

మిల్లుమోతలో పిల్లకి పిలుపు వినబడలేదు. గొంతు హెచ్చించాడు యువకుడు. అందులో ఆత్రం.

అమ్మాయి గదిలోకి వెళ్లింది.

దాని రవిక చిరిగిపోయింది. కాదు చింపబడింది. చీర విడిపోయింది. కాదు విప్పబడింది. ఆమె కేకలు మిల్లుమోతలో ఎవరికీ వినపడలేదేమో !

చీకటయిపోయింది. కుర్రాడి కైపు దిగిపోయింది. ఉల్కాపాతం. నింగిలో చుక్క నేల రాలింది.

చీర చుట్టుకున్న పడతి బయట పడింది.

"ఇంకా ఏం చూస్తున్నావ్ ? ఇది నా ఇంటి కిటికీ !" ముకుందం హెచ్చరించాడు... "పెంటకుండీ కనబడుతోందా ?"

"అంతా చీకటి !"

"సరే-ఈ కిటికీ చూడు ! కాశీపట్నం కనబడుతోందా ?"

"లేదు."

"మరి ?"

"మంత్రాల మర్రి...చిక్కటి చీకటి...."

"అలా దారికి రా !"

"ఏ దారికి?" పరాకుగా అడిగాడు భద్రం.

"చీకటి దారికి...పిల్ల కనబడుతోందా ?"

"తాగుబోతు మాటలు వినపడుతున్నాయి. చింతనిప్పుల్లాంటి కళ్లతో తూలుతూ వస్తున్న లారీ ఆగింది. డ్రైవరు దిగాడు. సరుకు సొంత దారుకీ, డ్రైవరుకీ గొడవ..."

"నాకు చెప్పకు... నువ్ చూసుకో !"

ఎర్రటోపీ వచ్చింది. వెనక మరో అధికారిటోపీ. బేరం కుదరనానికి వీలుగా ఆడపిల్లని రెక్క పుచ్చుకుని అధికారికి అప్పచెప్పేసి డ్రయివర్నీ, సరుకు సొంతదారునీ తుప్పచాటుకి తీసుకుపోయారు మూడంకెల మనిషి.

పిల్ల ఉలకలేదు – పలకలేదు. బిక్కచచ్చిపోయింది. ఎపుడు తాగిన టీయో!....తల నొప్పిగుంది... వందడబ్బాలు మొయ్యాల! సీకటొడిపోతంది...బిడ్డ తనువు కొస్తుంది. పెసల్ టియ్య సింగల్ ! ఎప్పుడో ఎవరితోనో అన్నమాటలు బొట్టికి గుర్తొస్తున్నాయ్.

స్కూటరెక్కి వెళ్లిపోయాడు ఎస్సై. డయివోరు బేరంకుదిర్చిసేసు. లారీనుంచి ఎర్రటోపీ ఊరు మధ్య దిగి లైట్ వెలుతుర్లోకి వెళ్లిపోయాడు.

"పిల్లకనబడుతోందా ?"

"చీకటి!" భద్రం ఆమెను వెతుకుతున్నాడు.

"మా బావుంది. పిల్లకోసం నువ్వేకాదు - దాని అయ్యా వెదుక్కుంటున్నాడు."

దీని సిగదరగ ! ఇయ్యాలేటో సింగిలక్కినంజకాన ! ఇంకా ఒచ్చినాడి కాదు! ఒరేయ్ నీ కూతురెటో ఎల్లిపోనాది. ఇంక రేత్తిరి మిల్లుకాడ పనేటి ? నాకూ్కడెట్టెహె !"

రెండు గంటల నుంచి రోడ్డుమెగకాడకాసి గుడిసెలో కొచ్చిండు నారాయడు.

"పిల్లేదీ ?" భద్రం వగిర్చాడు.

"పిల్లగొడవెందుకూ ! ఎస్సై గొడవపడిపోతున్నాడు. అదెలా రోడ్డుమీద కొచ్చిందో చూస్తావా?"

"అదెందుకు నా కనవసరం ? ఎస్సై ఏడీ ?"

"ఏడీ అంటావా ? గవర్నమెంటు మనిషి. ముక్కలు విరిగిపోతాయి ఖబడ్దార్ !"

ఎస్సై రాత్రి నుంచీ ఇంటికి రాలేదు.

"ఇప్పుడెక్కడ ఉన్నాడు ?"

"సర్కిల్ ఇన్స్పెక్టరు గారి వీధి అరుగుమీద - చూస్తావా ?"

"పిల్ల ?"

"అక్కడే ఉంది రోడ్డుమీద".

"మరి శవాన్ని ఎవరూ తియ్యరా ?"

"తియ్యడానికే ప్రయత్నం."

కిటికీ దగ్గర నుంచి భద్రం కదలలేదు.

పోలీసు ఎస్పీ సర్కిల్ ఇన్స్పెక్టర్కి, సి.ఐ., ఎస్సైకి ఫోన్ చేసారు.

– ఎస్సై అక్కడకు వెళ్లి ఎందుకో వెనక్కి తిరిగి వచ్చి మునిసిపల్ కమీషనరుకి ఫోన్ చేశాడు. కమీషనర్ జిల్లా ఆస్పత్రి

సూపరింటుకి ఫోన్ చేశాడు. పురపాలక సంఘం మనుషులకి శవం సాధ్యం కాలేదు. పోలీసువాళ్ల సహకారాన్ని అడిగారు. వాళ్లకే శవాన్ని కదపడం సాధ్యం కాలేదు.

— లారీ మనుషులొచ్చారు. వాళ్లతొందర వాళ్లది. సరుకు ముందు రవాణా కావాలి. వాళ్లచేతా కాలేదు.

ఏ డిపార్టుమెంటు అధికారులు ఆయా ఉన్నతాధికారులకి ఫోన్లు చేసేశారు.

"నాన్సెన్స్! ఇదేమిటి? శవం కదలకపోవడమేమిటి?" అంటూ బిగ్గరగా అరుస్తోంది హైదరాబాదు.

బిక్కు బిక్కుమంటూ శవం కథ వివరంగా చెబుతున్నారు అధికారులు.

పన్నెండయింది - ఒంటిగంటయింది.

అటూ ఇటూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

ఆ దోవ బస్సులన్నింటినీ రద్దుచేశారు.

నిలబడిపోయిన బస్సుల్లోంచి మనుషులు దిగిపోయారు. వెనక్కి వెళ్లి మళ్లిన బస్సుల్లోకి వెళ్లారు. వాహనాలన్నింటినీ మళ్లించడానికి ఓ పూట పట్టింది.

శవం - మామూలే. కదలలేదు.

"మరెలా?"

భద్రానికి అలసటవచ్చి కుర్చీలో కూలబడ్డాడు. ముఖమంతా చెమట పట్టేసింది. కాళ్లు లాక్కొచ్చాయి.

ముకుందం అతని ముఖంమీద నీళ్లు చిలకరించి నెత్తిమీద నున్న పంకా స్విచ్ వేశాడు.

మగతలోకి జారుకున్న చాలాసేపు జాలిగాచూసి తట్టిలేపాడు ముకుందం. "నేనెక్కడ ఉన్నానూ...ఆఁ! శవం లేచిపోయిందా? అంటే తీసేశారా" అని నా ఉద్దేశ్యం.

"నీమొహం, దాన్ని కదిలించగలిగితే ఇంత కథేముంది?"

"నిజంగా! నేను శవాన్ని ఎప్పుడు చూశాను? ఇప్పటికీ అది అక్కడే ఉందా?"

"పందొమ్మిది వందల ఎనభై అయి ఉండవచ్చు, అరవై అయి ఉండవచ్చు - క్రీస్తుపూర్వం కావచ్చు, క్రీస్తు తరవాత కావచ్చు...."

— మళ్లీ కిటికీ దగ్గరకు వెళ్లాడు భద్రం. ముకుందం అతనికి రవంత చిరాకు పుడుతోంది. అంతేకాదు ....

శవం కాటికెళ్లకుండా ఉండటానికి అతనే కారణం. అంత కో

కూడా వచ్చేస్తోంది.

"నే చూసిన స్థలం కాదిది... నీ పరికరంలో కాళీప సరిగ కనపడడంలేదు. ఇందులో ఏదో మోసం ఉంది. నన్ను ఎంద మోసం చేస్తున్నావ్ నాదమునీ!" కోపంగా అడిగాడు.

"నాదముని నా పూర్వ నామం... ఆ తరువాత మూడు వం నలభై ఎనిమిది జన్మలెత్తాను. ఆపేరు నీకు ఎలా తెలిసింది?"

"ఈ కుర్చీలో కూచుంటే...." అనలేదు భద్రం. అం ముకుందానికి అంతకోపం వస్తుంది. అతని ముఖంచూస్తే శవం నుంచున్నట్టుగా బెంబేలు పడి పోయాడు.

"కుర్చీలోంచి లే... కిటికీలోంచి చూడు!"

"ఇదేంవిటిది? ఇక్కడ ఓగుడి ఉంది...గుడి రెండు రో మధ్యఉంది. రెండూ సిమ్మెంట్ రోడ్లు. అటూ ఇటూ వాహనా రంయ్ మని వెళ్లిపోతున్నాయి. ఎంతో నిడివిగా నున్నగా ఉన్నాం రోడ్లు!"

"వెర్రివాడా! ఈ సిమ్మెంటు రోడ్డు చరిత్ర చూపించనా ఈ కిటికీ దగ్గరకురా!"

మంత్రముగ్ధుడల్లే ముందుకు నడిచాడు భద్రం. "—బాబ్బాబు... బుద్ధి గడ్డితింది .... ఒళ్ళు మదమెక్కింది.... కొవ్వు బలిసిపోయింది.. కళ్ళు మూసుకు పోయాయి. .."

"అన్నీ అయ్యాయికాని కాపరం విజృంభించింది కదూ!"

"నా భార్యతోడు! బుద్ధి వచ్చింది...."

ఆపిల్లవెనక పోలీసు అధికారి... అతని వెనకాల మరో అధికారి

"బాబూ, విరాళం! బాలపేరంటాలు గుడి కడుతున్నాం... మామహిమ గల తల్లి!" ... పట్టుపంచ ఆసామీ చెపుతున్నాడు.

యువకుడికి ఆ పిల్లే కనపడుతోంది.

"ఇదిగో పెన్ను ... ఇదిగో నీ చెక్కు బుక్కు ... నీకున్న బాలెన్స్‌కి చెక్కురాశా ... ఇవిగో నీభార్యనగలు....ఇదినువ్ దాచిన నల్లధనం... ఆ కనబడే ఆయన ఆదాయం పన్నుఅధికారి.... ఈ జోలిలోవేస్తే ఆ అధికారి నిన్నేం చెయ్యలేడు.... వెయ్! వెయ్యరా, వెయ్యి."

—చటుక్కున అవన్నీ తీసి ఆమె జోలిలో పడేశాడు నూనె ; యువకుడు.

ఆమె ఒంటిమీద బట్టలేదు. చేతిలో జోలె ఉంది. యువకుడు యిచ్చిన చెక్కు మరోసారి సంతకం సరిచూసుకుని మడచి ంలో పెట్టుకున్నాడు విరాళాల కొచ్చిన మనిషి.

అతని వెనకాల నగ్నంగా ఉన్న ఆడమనిషి తనకి చెల్లెలో, ర్యో, తల్లో తెలియక, తిరుగుతున్న కళ్లు మూసుకుని నేలకూలబడి యాడు యువకుడు.

"సార్ ! పిల్లలవాణ్ణి సార్ ! అడిగో ఫోర్‌నాట్ వన్. వాడి వల్లే ఖర్మ."

టోపీ తీసేసిన మనిషి ఏదో చెబుతున్నాడు.

"డ్యూటీలో అలాంటి పనులు చెయ్యను సార్ ! అది నా న్సిపుల్‌కి విరుద్ధం. నేను మందు కొట్టలేదు సార్ ! సి. ఐ. గారి కగండి...నా పర్సనల్ ఫైల్..."

"ఒరేయ్ లఫంగాడా !...నీకు ఆడదెందుకురా...నీ విధి నిర్వ ఇం అమోఘం. నిన్ను నువ్వే కాల్చి చంపుకోవడం వల్ల నీ భార్య ంతోషిస్తుంది."

ఎస్సయి సర్వీసు రివాల్వర్ తీసి ఆడపిల్ల వాడిని ఒక్కసారే ల్చింది.

"అమ్మా ! నువ్ ముందు బట్టలు తొడుక్కో ! ఆయనెవరో గ్నంగా ఉన్న ఆడపిల్లని చూడలేక అరిచాడు.

"అదెందుకులెండి ! నన్ను భూమితో సహా పెకిలించెయ్యమని ఆదేశాలిచ్చారుగా.."

అంతకంటె తేలికయిన పని ఉంది సార్ ! నా కిరుపక్కలా రోడ్డు వేయించేసి ఓ గుడి కట్టించేశారంటే మీ మీద ప్రజల భక్తి పెరిగిపోతుంది. కంట్రాక్టర్లకి, గుమస్తాలకి, మీకూ సర్వశ్రేయమూ లభిస్తుంది. రెండు రోడ్లు తరుణోపాయం బాబూ !

—"పిల్ల కనపడుతోందా ?" ముకుందం అడిగాడు.

"లేదు. మాయమయి పోయింది !"

"ఏం?"

"దేవతయిపోయిందిగా !"

"కుర్ర నాగన్నా... ఇప్పుడు చూడు !"

ఏవేళా పురుషులకు ప్రవేశం లేని బాల పేరంటాలు గుడిలో అర్చన జరుగుతోంది ! 'సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థసాధకే.'

—నగ్నంగాఉన్న కన్యలు గర్భగుడిలో పేరంటాలు విగ్రహం చుట్టూ తిరుగుతున్నారు. అలా తిరిగితే బాలమ్మ కొచ్చిన కష్టం ఏ కన్యకీ రాదని కొన్ని తరాల నమ్మిక.

"భద్రం !"

ముకుందం పిలుపు వినే స్థితిలో లేడు భద్రం. కాటికెళ్లే శవం ముసలాయన నిట్టూర్పు విడిచాడు.